www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 84 | శుక్రవారం | 17, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## మహాకుంభమేళా రాత్రివేళ ఇలా

- మూడు రోజుల్లో 6 కోట్ల మందికి పైగా హాజరు

పగలంతా భక్తులతో నిండిపోతున్న ప్రయాగ్‌రాజ్ రాత్రిపూట విద్యుత్ కాంతుల్లో విరాజిల్లుతోంది. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. రంగు రంగుల బల్బుల వెలుగుల్లో త్రివేణీ సంగమం భువిపై వెలసిన స్వర్గంలా ఉందని పలువురు కామెంట్లు చేస్తున్నారు. కాగా మహాకుంభమేళాకు మూడు రోజుల్లో 6 కోట్ల మందికి పైగా హాజరయ్యారని సమాచారం.

## నటుడి సైఫ్ అలీఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు




ముంబై,జనవరి16(వార్త వేదిక సూర్య): బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం

మిగతా 2లో..

## హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

- మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు
- హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే
- గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా
- సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్




న్యూఢిల్లీ,జనవరి 16 (వార్త వేదిక సూర్య): గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..

## మెచ్చుకోలు ప్రకటన మానండి

- అభివృద్ధి లక్ష్యంగా వాస్తవ దృష్టితో పనిచేయండి
- అధికారులకు మంత్రి సీతక్క సూచనలు



హైదరాబాద్,జనవరి16(వార్త వేదిక సూర్య): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖ పరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్‌అనసూయ సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని

మిగతా 2లో..

## తెలంగాణ కల సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ,జనవరి16(వార్త వేదిక సూర్య): ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్ర పటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్



రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



## జడ్జి ముందు మీడియా సాక్షిగా లైవ్ డిబేట్

### రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షకు రావాలి

- రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఆఫర్
- చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తేదీ, సమయం రేవంత్ రెడ్డే నిర్ణయించాలి
- ఇలా అయితే ఓ యాబై లక్షల్లో నిజం తెలుస్తుంది
- రుజువు చేస్తే నేను ఏ శిక్షకైనా రెడీ
- ఈడీ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్

హైదరాబాద్,జనవరి16(వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని నేను. రాజకీయ వేధింపు,కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నా మీద ఓ అక్రమ కేసు పెడితే విచారణ అధికారులు, విచారణ సంస్థలను గౌరవించి మొన్న తొమ్మిది తారీఖునాడు ఏసీబీ విచారణకు హాజరయ్యాను. ఏసీబీ కేసు పెట్టింది కాబట్టి ఈడీ విచారణకు పిలిస్తే ఈడీ విచారణకు కూడా హాజరయ్యాను. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలను ఏడు గంటల పాటు అడిగి వివరాలు తీసుకున్నాయి..ఈ రెండు సంస్థలకు ఒక్కటే మాట చెప్పిన. మీరు ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సమాధానం చెబుతాను. పూర్తిగా విచారణకు సహకరిస్తాన న్నాను. ఈ విచారణకు 10 కోట్లు ఖర్చు అవుతుందంటున్నారు. అసలు అవినీతే జరగని ఈ కేసులో అన్ని పైసలను వృథా చేయడం ఎందుకు? ఆ పైసల తోని రైతు రుణమాఫీ చేయొచ్చు? ఇంకా ఏమైనా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయవచ్చు. అందుకే సంక్రాంతి పండగ సందర్భంగా రేవంత్ రెడ్డికి నేను ఒక ఆఫర్ ఇస్తున్నాను. హైకోర్టు న్యాయమూర్తికాని, ఇంకా ఏవరైనా న్యాయమూర్తి ముందు మీడియా సాక్షిగా లైవ్ డిబెట్ కు పోదాం. రేవంత్ రెడ్డి ప్యాలెస్‌లో అయినా ఈడీ ఆఫీస్‌లో అయినా, న్యాయ మూర్తి ముందు అయినా లై డిటెక్టర్ పరీక్షకు నేను రెడీ. దొంగెవరో?దొరెవరో?ఎవరి నిజాయితీ ఏందో రాష్ట్రం మొత్తం చూస్తుంది. రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షకు రావాలి. ఫార్ములా ఈ కార్ రేసు, ఓటుకు నోటు కేసులకు సంబంధించి రేవంత్‌ను, నన్ను ప్రశ్నలు

మిగతా 2లో..

## భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

- యూజర్ల సంఖ్య 90 కోట్లను దాటుతుందని అంచనా

న్యూఢిల్లీ,జనవరి16(వార్త వేదిక సూర్య): భారతదేశంలో రికార్డు స్థాయిలో ఇంటర్నెట్ యూజర్లు పెరుగుతున్నారు. 2025 నాటికి దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 90 కోట్లను దాటుతుందని గురువారం ఒక



నివేదిక వెల్లడించింది. డిజిటల్ కంటెంట్ కోసం దేశంలోని ప్రాంతీయ భాషల వినియోగం పెరుగుతుండటం ఇంటర్నెట్ యూజర్ల పెరుగుదలకు కారణంగా ఉందని చెప్పింది. ఇండియాలో 2024 నాటికి ఈ సంఖ్య 88.6 కోట్లకు చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే 8 శాతం బలమైన వృద్ధిని సూచిస్తుంది. ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,మరియు

మిగతా 2లో..



## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్

- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన


న్యూఢిల్లీ,జనవరి16(వార్త వేదిక సూర్య): ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే

మిగతా 2లో..

## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన

హైదరాబాద్, జనవరి 16 (వార్త వేదిక సూర్య): ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో



తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లనుతీసుకువచ్చేందుకు

మిగతా 2లో..

## ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు కేంద్ర కేబినేట్ ఆమోదం

- సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త
- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం
- వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జనవరి16(వార్త వేదిక సూర్య): పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న

మిగతా 2లో..

## ముఖ్యమంత్రి సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

రామన్నపేట, జనవరి 16 ( వార్తావేదిక సూర్య): ఆదాని అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆదాని యాజమాన్యం తట్టా, బుట్టా సదురుకొని వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం దోచుకు తింటున్న ఆదాని సంస్థ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజల జీవన వ్యవస్థ అస్థవ్యస్తంగా మారుతుందాన్నారు. ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వ్యతిరేకించారు నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ



అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆదాని సంస్థ ఏర్పాటు చేయతలపెట్టే అంబూజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక మండల నాయకత్వంతో కలసి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి పరిశీలన చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని రద్దుచేయడంలో ప్రభుత్వం ఎందుకు చోద్యం చేస్తుందో ప్రజల ముందు తెలపాలి. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులు, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు.

మిగతా 2లో..



## కేసు పెట్టాల్సి వస్తే సీఎం రేవంత్ రెడ్డిపై పెట్టాలి

- రేవంత్ రెడ్డి పగలు కాంగ్రెస్‌తో రాత్రి బీజేపీతో సంసారం
- రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగువేస్తే మోసాలు
- కాంగ్రెస్ నాయకులు ఏసీబీని ప్రభావితం చేస్తున్నారా ? డైరెక్ట్ చేస్తున్నారా?
- మహారాష్ట్ర తరహాలోనే ఢిల్లీ ప్రజలు కూడా కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారు
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి16(వార్త వేదిక సూర్య): అబద్ధాలు చెప్పి కాలం గడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి... తెలంగాణ తరహాలో ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. 13 నెలల కాలంలో రేవంత్ రెడ్డి తీరు నోరు తెరిస్తే అబద్ధాలు..అడుగువేస్తే మోసాలు. సోనియాగాంధీ గొప్ప నాయకురాలు అని ఇవాళ ఢిల్లీలో అంటున్న రేవంత్ రెడ్డి... గతంలో బలిదేవత అన్న సంగతి తెలంగాణ సమాజం మొత్తానికి తెలుసు.

2004లో హామీ ఇచ్చి తెలంగాణ

మిగతా 2లో..



## జడ్జి ముందు మీడియా సాక్షిగా
# లైవ్ డిబేట్

(మొదటి పేజీ తరువాయి..)

అదగండి. నేను సమాధానం చెప్పాను. ఆయన కూడా జవాబు చెప్పాలి. తేదీ, సమయం రేవంత్ రెడ్డే నిర్ణయించాలి. ఇలా అయితే ఓ యాభై లక్షల్లో మొత్తం నిజం తెలుస్తుంది. ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా ఏసీబీ కి రేవంత్ రెడ్డి దొరికింది కాబట్టి నా మీద కూడా ఏసీబీ కేసు పెట్టిచ్చిండు. రేవంత్ రెడ్డి మీద ఈడీ కేసు ఉంది కాబట్టి నా మీద ఈ ఈడీ విచారణ జరిపిస్తున్నారు. అంతిమంగా నిజం, న్యాయం, ధర్మం నిజాయితీ గెలుస్తుంది. హైకోర్టు, సుప్రీంకోర్టు. భారత న్యాయవ్యవస్థ మీద న్యాయమూర్తుల మీద నాకు విశ్వాసం ఉంది. ఎవాళ కాకుండా ఇంకో నాలుగు రోజులకైనా ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలుస్తాయన్న విశ్వాసం నాకుంది. ఇక్కడికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు నేను తప్పు చేయలేదు అవినీతి చేయలేదు. ఇందులో అర పైసా అవినీతి కూడా జరగలేదు. 8 గంటలు వాళ్ళు ఇదే అడిగారు నేను ఇదే చెప్పాను తప్పు చేసినట్టు రుజువు చేస్తే నేను ఏ శిక్షకైనా రెడీ. పారదర్శకంగా నిధుల బదిలీ జరిగింది ఇంకెక్కడ మనీ లాండరింగ్ అని ఏసీబీ, ఈడీ అధికారులకు అడిగాను ఏసీబీ 80 ప్రశ్నలు, ఈడీ 40 ప్రశ్నలు అడిగింది. అన్నింటికి సమాధానాలు ఇచ్చాను.

## ముఖ్యమంత్రి సిమెంట్ ఫ్యాక్టరీ
# రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు హాని చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం సహించదని.ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని రామన్నపేటను మరో లగచర్లగా మార్చొద్దని అన్నారు. అనంతరం సిపిఎం కార్యకర్తలతో కలసి పరిశ్రమను వ్యతిరేకిస్తూ బారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు



నర్సింహా,పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, నీల ఐలయ్య, పులి బిక్షం, ఆమనగంటి నాగేష్, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చుకోలు ప్రకటన మానండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు పక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధనీ చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం

తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో ఉన్నందున బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి లోకేశ్‌కుమార్, డైరక్టర్ డా.సృజన, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో భారీగా పెరిగిన ఇంటర్నెట్ వాడకం

(మొదటి పేజీ తరువాయి)

కాంటార్ నివేదిక ప్రకారం, 488 మిలియన్ల వినియోగదారులతో గ్రామీణ భారతదేశం ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తుంది. మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో గ్రామీణ వినియోగదారులు 55 శాతం వాటాని కలిగి ఉన్నారు. దాదాపుగా అందరు యూజర్లు, అంటే 98 శాతం మంది భారతీయ భాషల్లో కంటెంట్‌ని యాక్సెస్ చేశారు. తమిళం, తెలుగు, మలయాళం వంటి భాషల్లో విస్తృతమైన కంటెంట్ ఉండటం కారణంగా అత్యంత ప్రజాదరణ లభిస్తోంది.పట్టణ ఇంటర్నెట్ యూజర్లలో సగానికి పైగా అంటే, 57 శాతం మంది ప్రాంతీయ భాషల్లో కంటెంట్‌ని ఇష్టపడుతున్నారు. ఇది అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో స్థానిక భాష కంటెంట్‌కి పెరుగుతున్న డిమాండ్‌ని చూపిస్తోందని నివేదిక పేర్కొంది. గతేడాది నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గేమ్ ఛేంజర్‌గా మారింది. ప్రతీ 10 మంది ఇంటర్నెట్ యూజర్లలో 9 మంది ఏఐ ఎంబెడెడ్ కలిగిన యాప్స్‌ని వాడుతున్నారు. భారతదేశంలో జెండర్ గ్యాప్ కూడా తగ్గుతోందని, మొత్తం ఇంటర్నెట్ యూజర్లలో 47 శాతం మంది మహిళలు ఉన్నారు. ఓటీటీ వీడియో, మ్యూజిక్ స్ట్రీమింగ్, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగం వంటి కార్యకలాపాలతో గ్రామీణ భారతం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ వర్గాలు పట్టణ వినియోగదారుల్ని మించిపోయారు. 2023 మరియు 2024 మధ్య 54 శాతం పెరిగిన స్మార్ట్ టీవీలు మరియు స్మార్ట్ స్పీకర్లు వంటి సాంప్రదాయేతర పరికరాల స్వీకరణలో అర్బన్ ఇండియా ముందుంది. ఇదే సమయంలో పట్టణ, గ్రామీణ జనాభాలో ఇంటర్నెట్ యాక్సెస్ చేయడానికి మొబైల్ ఫోన్స్ అనేవి ప్రాథమిక మార్గంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

## ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్
# హామీని వెంటనే అమలు చేయాలి : డివైఎఫ్ఐ

**నల్లగొండ టౌన్, జనవరి 16 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగమైన యూత్ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ అమలు చేయాలని, నిరుద్యోగ భృతి 4000 తక్షణమే అందించాలని, నిరుద్యోగులకు వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అయితగోని విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కల్వకుంట్ల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాల బహుమతుల ప్రధానోత్సవ సభ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక హామీల నెరవేర్చడంలో విఫలం అయిందని, ముఖ్యంగా యువతకు నిరుద్యోగ భృతి లాంటి అనేక మైనటువంటి హామీలు ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు, గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతోటి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రీడా మైదానాలను పట్టించుకోకుండా వదిలేసిందని, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తుంది అని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులను కేటాయించి



గ్రామాల్లోని యువతను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి స్పోర్ట్స్ వైపుకు యువతను వెళ్లే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు, గ్రామాల్లో యువత డ్రగ్స్, గంజాయి, మద్యం అనేక ఆసాంఘిక కార్యక్రమాల వైపు వెళుతున్నారని అలా వెళ్లకుండా ఉండాలంటే ప్రభుత్వం యువతను క్రీడల వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని కోరారు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించాలని, కొత్త రేషన్ కార్డులను తక్షణమే ప్రతి పేదవానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు, గ్రామాల్లో కొన్ని ప్రధానమైన సమస్యల పైన డివైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని, డివైఎఫ్ఐ చేసే పోరాటాలకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలపాలని కోరారు, యువజన సమస్యల మీదనే కాకుండా ప్రజా సమస్యల మీద కూడా డివైఎఫ్ఐ పనిచేస్తుందని తెలిపారు, అనంతరం క్రీస్తు శేషులు బొందు చంద్రయ్య-లక్ష్మమ్మ మరియు క్రీస్తుశేషులు ఏనుగుల సురేష్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యుల సహకారంతో బహుమతులను పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు,పగిళ్ల మధు, కట్ట ఆంజనేయులు, వనం సంపత్, కుక్కల బాలస్వామి, బొందు అనిల్, ఎనుగుల మచ్చేందర్, బొందు ముత్యాలు, చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ, గోస్కొండ శ్రీకాంత్, బొందు శ్రీను, చేకూరి అరుణ్ సాగర్, కుక్కల కార్తీక్, కుక్కల మహేష్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నటుడి సైఫ్ అలీఖాన్‌పై దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి' అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది.

అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకు పోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

## ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు
# కేంద్ర కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్ (ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే.. మూడవ లాంచ్‌ప్యాడ అధికసామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# కేసు పెట్టాల్సి వస్తే సీఎం రేవంత్ రెడ్డిపై పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వకుండా ఆలస్యం చేసి, వేలాది తెలంగాణ బిడ్డల చావుకు సోనియాగాంధీ కారణం అని రేవంత్ రెడ్డి గతంలో విమర్శించారు. రాహుల్‌గాంధీ నాలుగు నెలలుగా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని, రాహుల్ గాంధీ దృష్టిలో పడటానికి ఇవాళ రేవంత్ సోనియాను పొగుడుతున్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు 400 రోజులైనా నెరవేరలేదు ..ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయలేదు. మహారాష్ట్ర ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు నమ్మలేదు,అందుకే రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించారు. మహారాష్ట్ర తరహాలోనే ఢిల్లీ ప్రజలు కూడా కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారు. మహిళలకు నెలకు 2500,తులం బంగారం,నిరుద్యోగ భృతి,స్టూడెంట్ కార్డు ఇలా ఇచ్చిన ఏ హామీలు అమలు కాలేదు. మేము తెలంగాణ లో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాము అని ఢిల్లీలో చెబుతున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్నో చూపాలి. రుణమాఫీ అన్నావు 30 శాతం అమలు కాలేదు. రైతు భరోసా ఊసే లేదు..సంక్రాంతికి అన్నారు సంక్రాంతి కూడా అయిపోయింది. రాష్ట్రం లో రేవంత్ రెడ్డిని నమ్మే వాళ్ళు ఎవరూ లేరు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరిని గమనించాలని ఢిల్లీ ప్రజలను కోరుతున్నాను. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా,బాధ్యత గల నాయకుడిగా కేటీఆర్ ఈడీ విచారణకు వెళ్లారు. ఇది అక్రమ కేసు ఇందులో నయా పైసా అవినీతి జరగలేదని కేటీఆర్ మొదట్నుంచీ చెప్తున్నారు.

రేవంత్ రెడ్డి కక్షతో అక్రమ కేసు బనాయించి ఇబ్బంది పెట్టినా..విచారణ సంస్థలకు కేటీఆర్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ఈడీ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహంతో కొందరు బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. పోలీసులు రేవంత్ రెడ్డి చెప్పినట్టు కాకుండా, చట్టానికి లోబడి పని చేయండి. లేకుంటే అన్ని రోజులు ఒకేలా ఉండవని సూచిస్తున్నా. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు కేటీఆర్ పై రేవంత్ రెడ్డి కక్షతో పెట్టిన ఒక అక్రమ కేసు. హైదరాబాద్ ప్రతిష్ఠ కోసం ఫార్ములా-ఈ రేసు విషయంలో కేటీఆర్ గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్ రేస్‌లో ప్రతి రూపాయికి లెక్క ఉంది ఎక్కడ అవినీతి జరుగలేదు. 42 కోట్లు ప్రభుత్వ ఖాతా నుండి బదిలీ అయ్యాయి. ఎందరో ప్రముఖులు ఈ రేసును ప్రశంసించారు.ఈ మోబిలిటి రంగంలో ప్రపంచ దృష్టిని హైదరాబాద్ ఆకర్షించింది.

రెండో సారి రేసు జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయడంతో రాష్ట్రానికి నష్టం జరిగింది. కేసు పెట్టాల్సి వస్తే సీఎం రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలి. ఈడీ, కేంద్ర దర్యాప్తు సంస్థలు ముఖ్యమంత్రిని విచారణ చేయాలి. మొదట్నుంచీ చెబుతున్నట్లే కాంగ్రెస్, బీజేపీ నేతల అసలు రంగు బయట పడుతోంది. కేటీఆర్‌ను టార్గెట్ చేసి కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒకే రకంగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ బిజెపి ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు .వారిది అజబ్ ప్రేమ్‌కి గజబ్ కహానీ. కేటీఆర్‌పై ACB అక్రమ కేసు బనాయించగానే కాంగ్రెస్ మంత్రులు,ఎమ్మెల్యేలు క్యూ కట్టి మరీ ఆయన్ని అరెస్ట్ చేయాలని అంటున్నారు. కాంగ్రెస్ నాయకులు ఏసీబీని ప్రభావితం చేస్తున్నారా ? డైరెక్ట్ చేస్తున్నారా ? కాంగ్రెస్ నాయకులు మాట్లాడిన దారిలోనే బిజెపి నాయకులు కూడా కేటీఆర్ ని అరెస్ట్ చేయాలని అంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బిజెపి ఎంపీలు ఈడీని ప్రభావితం చేస్తున్నారా? రేవంత్ రెడ్డి పగలు అంతా కాంగ్రెస్‌తో రాత్రి బీజేపీతో సంసారం చేస్తున్నాడు. బీజేపీ కార్యాలయంపై దాడి విషయంలో వెంటనే స్పందించిన పీసీసీ అధ్యక్షుడు.. బీఆర్ఎస్ కార్యాలయా లపై దాడుల గురించి ఎందుకు స్పందించడం లేదు? పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో రాజ్యాంగంలో ఉన్న ప్రతి అవకాశాన్ని బీఆర్ఎస్ ఉపయోగించుకుంటుంది.

## ఢిల్లీ పర్యటనలో
# బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్‌సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**తొర్రూర్ డివిజన్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ఫిబ్రవరి 7న లక్షల డబ్బులు వేల గొంతులు కార్యక్రమం, హైదరాబాదులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, మాదిగ కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ యాసారపు రాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై, రాంబాబు మాట్లాడుతూ, జనవరి 17న తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మాదిగల, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో 300 మంది డప్పు కళాకారుల చేత, అంబేద్కర్ విగ్రహం నుండి పాల కేంద్రం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు జరిగే భారీ ర్యాలీకి మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు కావడం జరుగుతుందని, కావున వివిధ గ్రామాల నుండి మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు వేలాదిగా తరలి ఈభారీ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ ఎం ఇ ఎఫ్ నాయకులు మాంకాల బుచ్చయ్య మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బరిగెల బాబు మాదిగ మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ఈనపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల రమేష్ మాదిగ మంద యాకమల్లు మాదిగ వెల్తూరి పూర్ణచందర్ మాదిగ రాయిశెట్టి ఉపేందర్ మాదిగ వెంకన్న మాదిగ మంగళపల్లి నాగరాజు మాదిగ రంజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్‌తో కలసి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్ బి నగర్,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఇవ్వాల ఉదయం ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ శ్రీ హేమంతా కేశవ్ పాటిల్ (IAS)తో కలసి డివిజన్లోని సూర్య నగర్ కాలనీలో నూతన సిసి రోడ్ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల డివిజన్లో మౌలిక వసతుల కొరత చాలా ఉందని,చాలా కాలనిలో సిసి రోడ్ల సదుపాయం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని,కార్పొరేటర్ కమీషనర్ గారికి వివరించడంతోపాటు, హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చైయడం జరిగింది. ఈ యొక్క పరిశీలనలో DC యాదయ్య, DE దామోదర్, EE ఆశలత, AE హేమునగర్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర





**గండిపేట్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్ చంద్ర అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ లోని విద్య నగర్ కాలనీ, రెండవ డివిజన్ లోని గంధంగూడ, మూడవ డివిజన్ లోని మాధవి నగర్ కాలనీలలో నిర్వహించిన సర్వే ప్రక్రియను కమీషనర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారలు సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని వివరించారు.

ఈ మేరకు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ మర్డర్ కేసును చేధించిన నార్సింగి పోలీసులు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** పుప్పాలగూడలో జరిగిన డబుల్ మర్డర్ కేసును నార్సింగి పోలీసులు ఛేధించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాజేంద్రనగర్ డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ధిజిల్లాకు చెందిన రాహుల్‌కుమార్ సాకేత్(26) డ్రై వర్, రాజ్‌కుమార్ సాకేత్(22) ఆఫీస్‌బాయ్, సుఖేంద్రకుమార్ సాకేత్ (30) హౌస్ కీపింగ్‌లో పని చేస్తున్నాడు. వీరికి బిందు(26), అంకిత్ సాకేత్(26)తో పరిచయం ఏర్పడింది. బిందుకు గతంలో వివాహం కాగా ఆమె భర్తను వదిలేసి అంకిత్‌సాకేత్‌తో కలిసి ఉంటుంది. బిందు డబ్బు కోసం సెక్స్ వర్కర్‌గా మారి తనకు తెలిసిన వ్యక్తులతో కలిసి ఉంటుంది. గతంలో రాహుల్‌కుమార్ సాకేత్ ఆమెతో రెండుసార్లు కలిశాడు. ఆ సమయంలో వీడియో తీయడానికి ప్రయత్నించాడు దానికి బిందు అభ్యంతరం చెప్పి అతడిని అక్కడ నుంచి పంపించి వేసింది. ఇదే విషయాన్ని అంకిత్ సాకేత్‌కు తెలపడంతో రాహుల్‌కుమార్ సాకేత్, అంకిత్ సాకేత్‌లకు గోడవ జరిగింది. ఇందులో భాగంగానే అంకిత్‌సాకేత్, బిందులను హత్య చేయాలని రాహుల్‌కుమార్ సాకేత్ నిర్ధారించుకున్నాడు. ఇందుకు రాజ్‌కుమార్ సాకేత్, సుఖేంద్రకుమార్ సాకేత్‌లను సహాయం చేయాలని కోరాడు. దీనికి వారు ఒప్పుకోని ఈ నెల 11వ తేదీన బిందును మరోసారి 4 వేలకు బుక్ చేసుకున్నారు. అనంతరం ఆటోలో 5 మంది కలిసి పుప్పాలగూడ ప్రాంతానికి వెళ్లారు. సుఖేంద్రకుమార్‌సాకేత్, బిందులో పక్కకు వెళ్లా ఆమెతో ఏకాతంగా గడుపుతున్నాడు.రాహుల్‌కుమార్ సాకేత్, రాజ్‌కుమార్ సాకేత్‌లు ఒంటరిగా ఉన్న అంకిత్‌సాకేత్‌ను బండరాయితో మోదీ హత్య చేశారు. అనంతరం లోపల ఉన్న బిందును సైతం బండరాయితో మోదీ హత్య చేసి అక్కడ నుంచి పరారైయ్యారు. ఈ నెల 12వ తేదీన వారు వారి స్వగ్రామానికి వెళ్లారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేసి వారి వద్దనుంచి సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడతాయి

## స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు బ్లాక్‌బెల్ట్స్, సర్టిఫికెట్ల ప్రధానం



**గండిపేట్(వార్త వేదిక సూర్య):** మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పిఅండ్‌టి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హఫీజ్‌ఖాన్‌లు తెలిపారు. పిఅండ్‌టి కాలనీలోని స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్‌కు చెందిన 16 మంది విద్యార్థులకు గురువారం బ్లాక్ బెల్ట్స్, సర్టిఫికెట్లును ప్రధానం చేశారు. కోచ్ మాస్టర్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా హజరైయ్యారు. వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఉత్తమ శిక్షణ తీసుకుంటూ రాణించాల న్నారు. కోచ్ అబ్దుల్ రహీం పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్తమ శిక్షణ తీసుకుంటూ అన్ని పోటీల్లో విజయాలు సాధిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభకనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షఫీ, రిటైర్డ్ ఎంఆర్‌వో కుత్బుద్దీన్, డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ రెహానా మహ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ధ్యేయం

**- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.లతాప్రేమ్‌గౌడ్**

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు సుభిక్షంగా ఉన్నారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం.లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న కొత్త రేషన్ కార్డుల సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ప్రజలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. జనవరి 26 నుంచి మరో నాలుగు పథకాలను ప్రజలకు అందించేందుకు సిద్ధమైందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలను ఇవ్వనుం దన్నారు. అర్హులందరికి లబ్ధి చేకూరేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి వారాహి డ్యాన్స్ అకాడమీ ప్రదర్శనలు





**హైదరాబాద్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** వనస్థలిపురం గాంధీనగర్‌లోని వారాహి డాన్స్ అకాడమీ అధ్యక్షురాలు శంకర మంచి ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో తమ విద్యార్థులచే కాశీ క్షేత్రంలో ఎస్సీ ఘాట్‌లో గంగా హారతి దగ్గర ఈ నెల 8న అయోధ్య రామ మందిరంలో ఈ నెల 9 ఎంతో అద్భుతంగా నాట్య ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు అందరి ప్రశంసలను అందిపుచ్చుకోవడమే గాక మరల అస్సి ఘాట్ లోను అయోధ్య రామ మందిర్ శ్రీరామనవమికి రాముని సన్నిధానంలో వీరి కళాబృందంచే నాట్య ప్రదర్శన చేయడానికి అవకాశం అందిపుచ్చుకున్నారు. గంగా హారతి అధ్యక్షులు శ్రవణ్ అయోధ్య రామ మందిర్ చైర్మన్ నాట్య ప్రదర్శన ఇవ్వటానికి అవకాశాలు ఇస్తూ ఆ బృందాన్ని అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది. విద్యార్థులు విష్ణు, శరణ్య, తనిష్క సాహితీ, సాహిత్య, సింధు, జ్యోత్స్న, ధాత్రి, వైష్ణవి తదితర శిష్య బృందం పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారాహి సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు శంకరమంచి ఆదిలక్ష్మి కి మరియు వారి శిష్య బృందానికి కళాప్రియులు వారి శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.







# జిహెచ్‌ఎంసి నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యను కలిసిన కార్పొరేటర్ కొంతం దీపిక

**సికింద్రాబాద్,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** వెస్ట్ మరెడ్పల్లి లోని జిహెచ్‌ఎంసి నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ను గురువారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు డివిజన్ లో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సూప ర్డెంట్ గణేష్, సానిటేషన్ డిఈ నరసింగరావు, ఇంజనీరింగ్ డిఈ ఆంజనేయులు ఉన్నారు

# మణికొండ మున్సిపాలిటీలో పకడ్బందీగా రేషన్ కార్డుల సర్వే

**- మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్**

**గండిపేట్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మణికొండ మున్సిపాలిటీలో పకడ్బందీగా రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా




పాలనాధికారి ఆదేశాల మేరకు మణికొండ పురపాలక సంఘంలో మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మేనేజర్ శ్రీధర్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వార్డుల వారీగా క్షేత్ర పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు సహకరిస్తేనే సర్వేను విజయ వంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సర్వేకు సంబంధించి సిబ్బంది శిక్షణ పూర్తయ్యిందని, ప్రజలు సిబ్బంది కోరిన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు హెల్మెట్స్ పంపిణీ



**తొర్రూరు డివిజన్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నేడు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో హెల్మెట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆ సంస్థ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ చార్యులు తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ దాతల సహకారంతో వంద హెల్మెట్స్ సేకరించినట్లు తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మహబూబాబాద్ డీటీఓ, తొర్రూరు డీఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల బారిన పడకుండా, వారి వారి కుటుంబాలను రోడ్డున పడకుండా చూసుకోవాలని సూచించారు.

# జనవరి 19న చలో మానుకోట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**తొర్రూర్ డివిజన్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ఈనెల 19 జరగబోయే చలో మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొర్రూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్ పిలుపుని చ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షుడు ఆధ్వ



ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బుద్ధసాని వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జనవరి19న మానుకోట పట్టణంలో ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సుకు మండలం నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుద్దేటి మల్లయ్య, వాసిరెడ్డి నరసింహారెడ్డి, మన్యం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, కోదునూరి సుధాకర్, ఏర్పుల వెంకన్న, మంగళపెల్లి నాగరాజు, పంతం సురేందర్, పంజాల బుచ్చి రాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తాం : కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆత్మకూర్ మండలంలోని రాయిపల్లి, కాప్రాయి పల్లి గ్రామం, మోత్కూర్ మండలంలోని మసిపట్ల గ్రామపంచాయతీ పరిధిలో శివ నగర్ హేమ్లెట్ గ్రామం, గుండాల గ్రామంలో నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరుని పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లడారు, మీకు ఎన్ని ఎకరాల భూమి ఉందని, ఆ భూమిలో వ్యవసాయం చేస్తున్నారా, వ్యవసాయ యోగ్యమైన భూమి వుందా లేక రాళ్ల రప్పలు ఉన్నాయా అని తదితర వివరాలను సేకరించారు. అలాగే ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులను ప్రభుత్వం తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుం దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందు తాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అదే విధంగా ఈ సర్వే ప్రక్రియ ఈ నెల 20 కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని, ఆయా పత్రాలను పరిశీలించి, ఫార్మ్‌లో నమోదు చేయాలని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల తహసీల్దార్‌లు ప్రత్యేక అధికారి, ఆయా మండలాల, గ్రామాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్‌లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

**ఆత్మకూర్ (ఏం),జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈనెల 20వ తారీకు సోమవారం రోజు ఉదయం 10:30 గంటలకు జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని, వృత్తి చేస్తున్న కల్లుగీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు వెంటనే ఇవ్వాలని కోరుతూ జరుగు ధర్నాలో కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ గీత కార్మికులను కోరారు. తేదీ 16.01. 2025 గురువారంరోజున ఆత్మకూరు మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బొలగాని జయరాములు, బిసు.చందర్ గౌడ్ లు మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని, చేస్తున్న క్రమంలో జిల్లాలో అనేక ప్రమాదాలు జరిగి చాలామంది గీత కార్మికులు మృతి చెందారు.

తీవ్రగాయాల పాలవడంతో వారికి జీవన ఉపాధి కూలిపోయి కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కల్లు గీత వృత్తి చేస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన కుటుంబాలకు రావలసిన ఏడు కోట్ల రూపాయల బకాయిలను మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఐదు నెలల క్రితము కాటమయ్య రక్షణ కవచం కిట్టులను పంపిణీ చేస్తున్న సందర్భంగా లస్కర్ గూడా లో వెంటనే నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారని, కానీ ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్స్గ్రేషియా మంజూరైన కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న 17వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను ఒకే విడతగా పంపిణీ చేయాలని కోరారు.

ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి కల్లుగీత కార్మికుల ఆవేదన తెలియజేయాలని ఉద్దేశంతో జరుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సంఘం నాయకులు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్ మండల నాయకులు మల్లం సత్యనారాయణ గౌడ్, పరకాల చిన్న నారాయణ గౌడ్ ఆత్మకూర్ గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్ డైరెక్టర్లు నాతి బాలరాజు గౌడ్ బూడిది నాగరాజు గౌడ్ సంఘం నాయకులు లోడి వెంకటయ్య గౌడ్ ,పరకాల వెంకటయ్య గౌడ్, రాగటి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపయోగంగా ఉన్న కృష్ణా వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి త్రాగునీరు అందించాలి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మండలంలోని 31 గ్రామపంచాయతీ ఉన్న అతిపెద్ద మండలం గా గుర్తింపు ఉన్నది మండలంలోని వర్షాభావ తక్కువ ఉండడం ద్వారా సాగునీటి వనరులు లేకపోవడం ద్వారా వ్యవసాయ భూములు మరియు కృష్ణా జలాల నీళ్లు అందకపోవడంతో. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది గతంలో మండలంలో సుమారు కృష్ణా జలాల తాగునీటి ట్యాంకులు 200 ఆర్డబ్ల్యూఎస్యు ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి నిర్మించారు వాటర్ ట్యాంకులను తక్షణమే శుభ్రపరిచి ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాగునీటి సాగునీటి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు రాబోయే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి అందే విధంగా చూసుకోవలసిన బాధ్యత మండల పరిషత్ అధికారి మరియు పంచాయతీరాజ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మరియు సిబ్బంది తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు అదేవిధంగా స్వచ్ఛమైన నీరు కృష్ణాజలాలను అందించి వాటర్ ట్యాంకులను నిరుపయోగంగా ఉండకుండా చూసుకోవాలి. గత ప్రభుత్వం నిర్మించిన ట్యాంకులను రాబోయే భవిష్యత్తులో త్రాగునీటి కష్టాలు వస్తాయి ముందస్తు జాగ్రత్త ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తాగునీటి ఎద్దటి లేకుండా చూసుకుంటారని కొంతమంది సంతోషభావదాయకాన్ని తెలియ పరుస్తున్నారు. మండలంలోని భూగర్భ జలాలు పూర్తిగా మండలంలోని గ్రామపంచాయతీ బోర్లు పూర్తిగా అడుగంటి పోవడం ద్వారా నీళ్లు అంది అందకపోవడం ద్వారా నీటి సమస్య తలెత్తుతుంది వెంటనే ప్రభుత్వ యంత్రాంగం గుర్తించి నీటి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం కొనసాగించాలి.

అదేవిధంగా వివిధ గ్రామాలలో మూగజీవాల కోసం నిర్మించిన త్రాగునీటి తొట్లను మూగజీవుల కోసం ట్యాంకులలో నీటిని నిలువ చేసి కాపాడుకోవాలి.





# వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ఎస్సై జగన్ తాసిల్దార్ కృష్ణకు ఘన సన్మానం

**సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక న్యూస్):** మండల వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జగన్ మరియు తాసిల్దార్ మోహనకృష్ణ గార్లను శాలువాతో సన్మానించిన అనంతరం వారు. మాట్లాడుతూ కానీ పెంచినతల్లిదండ్రుల ప్రేమ మరువద్దు వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులను ఆశ్రమాలలో చేర్పొద్దు వారి జీవితమంతా మనకోసం మన భవిష్యత్తు కోసం త్యాగం చేసి ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని ఎన్నో కలలుగని సమాజానికి ఉపయోగపడతాడని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న తల్లిదండ్రులను ఒంటరి వాళ్లను చేసి మనం సాధించేది ఏమీ లేదు. వారు ఉన్నంతకాలమే మన జీవితానికి ఒక ఆదర్శప్రాయం సమాజంలో విలువ ప్రఖ్యాత వారి కొడుకుల మైనందుకు గౌరవించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు ఏ తండ్రి అయిన తన కొడుకు గొప్ప డాక్టరు కలెక్టర్ కావాలని కోరుకుంటారు అట్లాంటి వారిని మనమే దూరం చేసుకున్నప్పుడు భవిష్యత్తులో వృద్ధాప్యంలో వచ్చినప్పుడు ఆ కష్టాలు ఆ కన్నీళ్లు మనం అనుభవించవలసి వస్తుంది. అందుకే ముందు జాగ్రత్తతో గురువులైన తల్లిదండ్రులైన వృద్యాపంలో ఉన్న వారు ఎవ్వరైనా కాపాడుకుందాం చేరదీద్దాం సహకారం చేద్దాం చేయూతనిద్దాం. అనంతరం శాలువలో ఘన సన్మానం చేశారు. అనంతరం నూతన సంవత్సరం డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంఘం కన్వీనర్ బద్దుల సోమయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్ ఖురేషి, జనరల్ సెక్రెటరీ సర్వేల్ యాకూబ్ అలీ, కోశాధికారి ఏపూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.








# శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వామి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మండలంలోని దంతూరు గ్రామంలో జంగయ్య గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఎర్ర శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప భక్తుడు ఇరుముడి ధరించి గురువారం శబరి యాత్రకు బయలుదేరాడు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, నాయకులు ఎర్ర అశోక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మండలంలోని వంక మామిడి గ్రామానికి చెందిన గాలి కేతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. పిఏ సి ఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి మృతురాలిన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి 5వేల



రూపాయల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, నాయకులు జింక జంగయ్య, చుక్క యాదయ్య, యనమల్ల యాదగిరి, చెక్క వెంకటేష్, గాలి స్వామి, యనమల సత్యం, విష్ణు,చుక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు .

# సదర్శపూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాలపై సర్వే చేస్తున్న తహశీల్దార్..

**మోత్కూరు, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, భూమి లేని రైతులకు రైతు బంధు, రేషన్ కార్డుల జారీపై



గురువారం మండలలోని సదర్శపూర్, బుజిలాపురం గ్రామాలలో తహశీల్దార్ డి.రాం ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి ఇంటింటా సర్వే చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



2009 -2010 పదో తరగతి విద్యార్థులు, పదో తరగతి పూర్తయి 15 సంవత్సరాలు అయిన శుభ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు.

# మూషిపట్ల గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటన

**మోత్కూరు,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మోత్కూరు మండలంలోని మూషిపట్ల గ్రామంలో గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా పర్యటించి.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె సంక్షేమ పథకాలపై అరా తీసినట్లు సమాచారం ఈనెల 26 నుండి ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్ళు, భూమి లేని రైతులకు రైతు బంధు , రేషన్ కార్డుల జారీపై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించనట్లు తెలిసింది.






# పురుషోత్తం మృతదేహానికి నివాళి

**మోత్కూరు, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి బా.జ.పా.మండల ప్రధాన కార్యదర్శి గుంటి సతీష్ తండ్రి పురుషోత్తం గురువారం నాడు ఆకస్మికంగా గుండె పోటుకు గురై మృతి చెందారు.ఆయన మృతి పట్ల బా.జ.పా. తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య సంతాపం వ్యక్తం వేసి పూలమాలలు నివాళులర్పించారునిరుపేద కుటుంబానికి సతీష్ కుటుంబానికి తక్షణ సహాయం పదివేలు రూ.. అందించారు.ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో బా.జ.పా. మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ జిల్లా,మండలనాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, కొణతం నాగార్జున్ రెడ్డి, పోచం సోమయ్య,జక్కుల మోహన్ రెడ్డి, సజ్జనం మనోహర్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ ఉద్యమమైన భూమికి మాత్రమే


# రైతు భరోసా వర్తిస్తుంది

**- రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక న్యూస్):** ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ. వ్యవసాయ యోగ్య మైన భూమి కి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. గురు వారం రోజు ఆలేరు మండలము టంగుటూరు గ్రామములో రైతు భరోసా రికార్డ్లను పరిశీలించారు. వ్యవసాయ హేతర (సేద్యం) లేని భూమికి రైతు భరోసా వర్తించద



జరగదని అన్నారు. సర్వే సిబ్బందికి ఎప్పటికి అప్పుడు సర్వే వివరములు తప్పకుండ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ ఆదేశించారు. ఇట్టి సర్వేలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఆలేరు మండల తహసల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు గ్రామ పంచాయతీ అధికారి పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**మోత్కూరు, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన శ్యామ్ శెట్టి హేమలత తన కుటుంబ సభ్యులతో షిరిడి కి దైవదర్శనానికి వెళ్తున్న క్రమంలో షిరిడి దగ్గర సమీపంలో రాగానే రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన హేమలత (59)తో పాటు తన కూతురు ప్రసన్న లక్ష్మి 45, అక్షిత (20) వైద్విక్ ఆరేళ్ళ చిన్నారుడు కోల్పోయారు.మృత్యులో ఆర్నెల్ల చిన్నారుడు ఉండటం విశేషం..ఓకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం పట్ల ఆ గ్రామవాసులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దివంగత మాజీ కేంద్ర మంత్రి

# జైపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళి

**మోత్కూరు, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. గురువారం నాడు సూదిని జైపాల్ రెడ్డి 83 వ, జయంతి సందర్భంగా మోత్కూరు లో అంభేత్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేతగా రాజకీయ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అధినేత సోనియాగాంధీ ఒప్పించి రాష్ట్ర ఏర్పాటుకు ఆయన నిరంతరం కృషి చేసిన గొప్పవ్యక్తి జైపాల్ రెడ్డి అని అన్నారు.

సింగిల్ విండో చైర్మన్ పేలంపుడి వెంకటేశ్వర్లు చౌదరి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.బాలరాజు గౌడ్, పల్లపు సమ్మయ్య బాలెంల మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారు వెంకట్ రెడ్డి అమీర్,మున్నీర్,జంగ వెంకటనర్సు సత్యనారాయణ,యాదయ్య,చందు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం


**తల్లి కూతురు అక్కడికక్కడే మృతి- పలువురికి గాయాలు**

**లారీ వెనుక భాగంలోకి దూసుకుపోయిన కారు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి రాయగిరి వద్ద కారు,లారీ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో తల్లి కూతుర్లు అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. లారీ వెనుక భాగంలోకి కారు దూసుకుపోయి నుజ్జు నుజ్జు కావడంతో మృతుల శరీర భాగాలు కారులో ఇరుక్కుపోయాయి. పోలీసులు క్రేన్ సహకారంతో బయటకు తీశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం వెంకట్రావు తండాకు చెందిన భూక్యా సంతోష్ కుటుంబం సంక్రాంత్రి పండగ ముగించుకుని కుటుంబ సభ్యులతో కలిసి షిఫ్ట్ డిజైర్ కార్ లో తిరిగి హైదరాబాదుకు తిరిగి ఉదయం 6 గంటల 30 నిమిషాలకు వెళుతుండగా హైదరాబాద్ హైవే పై రాయగిరి గ్రామ శివారులోని పల్లె రుచుల హోటల్ వద్ద హెచ్పి పెట్రోల్ బంక్ దగ్గరకు రాగానే అదే సమయంలో కారు ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ పెట్రోల్ బంక్ లోకి వెళ్లే ఉద్దేశంతో ఎటువంటి ఇండికేటర్స్ లేకుండా సడన్గా ఎడమవైపు తిప్పగా అతివేగంగా వెనుక వస్తున్న కారు సడన్గా కంట్రోల్ కాకపోవడంతో లారీ వెనుక భాగంలోకి దూసుకెళ్లింది. ఈ నేపథ్యంలో కారు ముందుభాగం ముందు సీట్లో కూర్చున్న



సంతోష్ భార్య అనూష (28),, కూతురు చైత్ర (7) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న భూక్యా సంతోష్ కు దవడ భాగానికి ఆయన అక్క భవానికి కుడి భుజానికి. అతని భావ రవికి తలకు కుడి భుజానికి కుమార్తె మోక్షకి ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు రూరల్ ఎస్హెచ్ఓ సంతోష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్, స్థానికుల సహకారంతో కారులో ఇరుక్కుపోయిన శవాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి గాయపడ్డ వారికి వైద్యాన్ని అందిస్తున్నారు. లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అయోడిన్ సమతుల్య ఆహారంపై ప్రచారం చేసిన కళాజాత

**రామన్నపేట,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ఇనిస్ట్యూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రామన్నపేట మండలంలోని కక్కిరేణి , ఎన్నారం , పల్లివాడ, మునిపంపుల గ్రామాలల్లో కళాకారులతో కళ ప్రచార జాత నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ బాధ్యులు చిరుమర్తి ఉదయ్ పాల్గొని మాట్లాడుతూ.. అయోడిన్ ఉప్పు వల్ల కలిగే అనర్థాలకు దూరంగా ఉండాలని అంగన్వాడి సెంటర్లో అందించే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని, సమతుల్య ఆహారం అనేది చురుకైన జీవితనికి, శ్రేయస్సుకు మూలస్తంభం. ఇది శక్తి ఉత్పత్తి, కణజాల మరమ్మత్తు, రోగనిరోధక పనితీరు మరియు జీవక్రియ నియంత్రణకు కీలకమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు మరియు మాక్రోన్యూట్రియెంట్లను అందిస్తుంది. అయినప్పటికీ, నేటి వేగవంతమైన ప్రపంచంలో, చాలా మంది ప్రజలు యొక్క ఆహారం యొక్క ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారు అని అందుకే ఆధ్వర్యంలో గ్రామాలలో కళాజాత ద్వారా ఆహారం యొక్క ప్రయోజనాలు నివారించాల్సిన ఆహారాలను అర్థం చేసుకోవడం ద్వారా, మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలి




అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, అంగన్వాడి టీచర్లు సుధా, ఉమా, యశోద, వసంత ఏఎన్ఎం కేతమ్మ, ఆశా కార్యకర్త కవిత, మంగమ్మ, ధనమ్మ కళా కారులు అరుణ్, బిక్షపతి, వెంకన్న, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ నుండి వరంగల్‌కు బస్సులు నడపాలని నల్లగొండ రీజినల్ మేనేజర్‌కి వినతి



**మోత్కూరు, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** నల్లగొండ జిల్లా కేంద్రం నుండి మోత్కూరు మీదుగా ఉదయం, మధ్యాన్నం, సాయంత్రం వేళల్లో వరంగల్ కు బస్సులు నడపాలని కోరుతూ నల్లగొండ రీజినల్ మేనేజర్ (ఆర్.ఎం) జాన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర నాయకులు జంగ సోము యాదవ్ మాట్లాడుతూ మోత్కూరు నుండి వరంగల్ వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు గత 5 ఏళ్ల క్రితం నల్లగొండ నుండి మోత్కూరు మీదుగా హన్మకొండ కు ఒక ఎక్స్ ప్రెస్ బస్సును నడిపించారని గుర్తు చేశారు.కరోన మూలంగా ఆ బస్సు రద్దు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి నిత్యం విద్య, వైద్య వివిధవర్గాల వ్యాపారాల పనుల నిమిత్తం , ప్రయాణికులు వరంగల్ కు వెళ్లాలంటే సరైన రవాణా మార్గాలు లేక రాయగిరి, జనగామ, తొర్రూరు నుండి వెళ్తున్నారని తద్వారా వ్యయ ప్రయాస దూరభారంతో పాటు వివిధ బస్సులలో ప్రయాణించి అధిక చార్జీలు చెల్లించవల్సి వస్తుందని ఆర్.ఎం. ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొనట్లు తెలిపారు.తమ వినతిపై ఆర్.ఎం.సానుకూలంగా స్పందించి త్వరలో వరంగల్ కు బస్సులను నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు శ్రీనివాస్ గౌడ్, సోము యాదవ్ తెలిపారు.




## క్రీడాకారులకు ప్రోత్సాహం

# అందించాలి: ఎండి సలీం

**జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ప్రభుత్వాలు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించాలని 20వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని పెద్ద బండ సెంటర్లో అండర్ 19 హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో నలగొండ టీం ప్రధమ బహుమతి పొందిన సందర్భంగా జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాకీ క్రీడాకారులను సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండి సలీం మాట్లాడుతూ జనవరి 5 నుండి 10 వరకు నల్గొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అండర్ 19 హాకీ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో రాష్ట్రవ్యాప్తంగా 10 టీంలు పాల్గొనడం జరిగింది. దానిలో నల్లగొండ టీం పదమ బహుమతి పొందటం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. పెద్ద బండ ప్రాంతంలో హాకీ క్రీడాకారులు మట్టిలో మాణిక్యం లాగా పైకొస్తున్నారని క్రీడలు క్రీడలలో రాణిస్తున్నారని వారు ఎంతో కృషితో పట్టుదలతో హాకీ క్రీడ వైపు ఆసక్తితో ఉండి విజయంవైపు పరుగులు తీస్తున్నారు ఈ ప్రాంతంలో క్రీడాకారులు అనేకమంది పేద కుటుం బాలకు చెందిన వారు అయినా సరే క్రీడల్లో రాణించాలని పట్టుదలతో ముందుకు వెళుతున్న పరిస్థితి ఉన్నది. ఇట్లాంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటే ఇక్కడి కళాకారులు నల్ల గొండ పేరును తన నివసిస్తున్న పెద్ద బండ ప్రాంతాన్ని దేశవ్యాప్తంగా వినిపించే విధంగా వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అందుకే ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. జనవరి 29 నుండి ఫిబ్రవరి మూడవ తేదీ వరకు జార?ండ్ లో జరిగే నేషనల్ గేమ్స్ కి ఈ ప్రాంతం నుండి 5గురు క్రీడాకారులు ఎంపిక కావడం సంతో షంగా ఉందన్నారు. వారికి అన్ని విధాలుగా ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క క్రీడలను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందిం చాలని అదేవిధంగా జనమైత్రీ ఫౌండేషన్ క్రిడకారులను గుర్తించి వారికి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించి నందుకు ఎంతో సంతోషం ఉందన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులకు మా వైపు నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనమైత్రీ ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు గాదేనరసింహ . కోట సైదులు నోముల యాదయ్య పాక లింగయ్య ఆమంచి శ్రీనివాస్ తెలకలపల్లి శ్రీను రత్నం యాదయ్య రావుల మురళి కల్మకులను యాదగిరి రెడ్డి క్రీడాకారులు సింగం మధు విగ్నేష్ గణేష్ రాకేష్ అఖిల్ జస్వంత్ యాదాద్రి కార్తీక్ అజయ్ వాసు వినయ్ ఎండి మాద్ ఎండిఫైదాన్ మధు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా మరియు మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.

అనంతరం జరిగిన గ్రామసభకు మాజీ సర్పంచ్ సురిగి మనమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని




అన్నారు. నేటి ఆధునిక సమాజానికి అంది వచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ ఇలా ఒకటి రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబాటులోకి వచ్చాయని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ చందనపల్లి గ్రామానికి చెత్త డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని దోమలతో ఈగలతో కుక్కలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు మనుషుల కంటే కుక్కలు ఎక్కువైనాయని అన్నారు.

జగిని టెక్స్టైల్స్ ద్వారా మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు అందించడం జరిగింది. మొదటి బహుమతి ఝాన్సీ ద్వితీయ బహుమతి జ్యోత్స్న తృతీయ బహుమతి ప్రసన్న గెలుచుకోవడం జరిగింది. మొత్తం 150 మంది ముగ్గుల పోటీలలో పాల్గొనగా ప్రతి ఒక్కరికి ప్రైస్ ఇవ్వడం జరిగింది. అనంతరం సభ లో 500 మంది మహిళలు యువకులు పాల్గొన్నారు. యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించగా సురిగి రమేష్ ద్వారా మొదటి బహుమతి 5000 ద్వితీయ బహుమతి 2000 అందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు సూరిగే రమేష్ మాజీ ఎంపీటీసీ రూపని వెంకటమ్మ వార్డ్ నెంబర్లు కొరదాల లింగయ్య పాలడుగు శంకర్ తంతేనపల్లి సైదమ్మ కాశీ మల్ల విజయ్ కోడదల మని, సాయి గాదరి గంగుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థల్ వద్ద నివాళులర్పించిన గుత్తా

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** మాజీ కేంద్రమంత్రి, బెస్ట్ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత దివంగత నేత ఎస్.జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా పీవీఎన్ ఆర్ మార్గ్‌లోని స్ఫూర్తి స్థల్ వద్ద పూలమాలలతో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామావత్ బిచ్య నాయక్ మృతి బాధాకరం

### దేవరకొండ మార్కెట్ చెర్మెన్ జాముున మాధవ రెడ్డి.

**దేవరకొండ,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లెపల్లి మండల పరిధిలోని గౌరి కుంట తండా కు చెందిన రామావత్ బిచ్య నాయక్ గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించినా కాంగ్రెస్ నాయకులు దేవరకొండ మార్కెట్ చెర్మన్ జాముున మాధవ రెడ్డి టి పి సి సి సభ్యులు & పిఎసిఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి కొండమల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కురి వేమన్ రెడ్డి , కోట్ల జగదీష్ బూడిగే శంకర్ , కృష్ణ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు


**మిర్యాలగూడ జనవరి 16 (వార్త వేదిక సూర్య):** బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం



తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ కోరారు.గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ ఇప్పటికే 58 ఏండ్లు వున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ 61 సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని మరో మారు 2నుండి 4సంవత్సారాలు పెంచాలనే ప్రతిపాదన చేయడం సరైంది కాదన్నారు. ఏ ఉద్యోగి పదవీ విరమణ వయస్సు పెంపు కోరడం లేదని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వయస్సు పెంపు సరైంది కాదన్నారు.ఇప్పటికే లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి కోసం చూస్తున్నారని ఈ తరుణంలో పదవీ విరమణ వయస్సు పెంచి నిరుద్యోగులను ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడాన్ని బంజారా ఉద్యోగుల సంఘం వ్యతిరేకిస్తోందని తెలిపారు.వయస్సు పెంపు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అనుకోవడం లేదని అధికారులు ప్రతిపాదించిన ప్రభుత్వం అట్టి ప్రతిపాదనను తిప్పికొట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్లు పాల్గొన్నారు.

## టీజీ ఎంఆర్పీఎస్ దేవరకొండ పట్టణ అధ్యక్షునిగా పొట్ట ప్రభు

**దేవరకొండ జనవరి 16 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
ఎమ్మార్పీఎస్ టీజీ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య పొట్ట ప్రభు గారికి ఎమ్మార్పీఎస్ టీజీ దేవరకొండ




పట్టణ అధ్యక్షులుగా నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా పొట్ట ప్రభు మాట్లాడుతూ నాపైన నమ్మకంతో మేడి పాపన్న దేవరకొండ పట్టణ అధ్యక్షులుగా ఆదేశించడంపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై మరింత బాధ్యత పెరిగింది దేవరకొండ పట్టణంలో ఎంఆర్పీఎస్ బలోపేతానికై అహర్నిశలు కృషిచేసి మాదిగ మాదిగ ఉప కులాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా వారికి ఎక్కడ ఆపద జరిగిన వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని నాకు ఎమ్మార్పీఎస్ టీజీ దేవరకొండ పట్టణ అధ్యక్షులుగా నియమించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పోత్తేం సహదేవుడు నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర యాదగిరి నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య జిల్లా లక్ష్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ఫిబ్రవరి 2 నుండి 9 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- **ఫిబ్రవరి 2న నగరోత్సవం, 4న స్వామి వారి కళ్యాణం 5 న స్వామి వారి శేష వాహన సేవ.6 న అగ్రిగుండాలు,7 న దీపోత్సవం,8 నా మహా పూర్ణహుతి ధ్వజరోహణం, 9 న గ్రామోత్సవం.**
- **శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.**
- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు.శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి. రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని , అలాగే అవసరమైతే నార్కెట్ పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్ పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని ఆదేశించారు.బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు.బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరపు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మంచి వక్త అయితే నాయకునిగా ఎదిగేందుకు అవకాశం

### యువజన కాంగ్రెస్ ద్వారానే పార్టీలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.**

**యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోల్ పోస్టర్ ఆవిష్కరణ.**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** యువజన కాంగ్రెస్ లో మంచి వక్త అయితే కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం సీజన్-5కి సంబంధించిన పోస్టర్లను గురువారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ




కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదిగేందుకు యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని పేర్కొన్నారు.
యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఇప్పుడున్న మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు చాలామంది మొదట యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని పేర్కొన్నారు.పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.
యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నిర్వహిస్తున్న యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం యువతకు రాజకీయం, సామాజిక సమస్యలు, దేశ అభివృద్ధిపై చర్చించే ప్రత్యేక వేదికగా రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువజన కాంగ్రెస్ దేశంలోని యువతను సంఘటితం చేస్తుందని అన్నారు. యంగ్ ఇండియా కే బోల్ యువత ఆశయాలను ప్రతిబింబించే ఒక ప్లాట్ ఫారంగా పనిచేస్తూ సమాజంపై సానుకూల ప్రభావం చూపిస్తుందన్నారు. నాయకునిగా ఎదిగేందుకు ఇది ఒక వేదికగా పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తిరుగుడు రవి యాదవ్, షేక్ జహంగీర్ బాబా, జాల మణికంఠ స్వామి , వల్కి దిలీప్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్, నకిరేకల్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి, దేవరకొండ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, నాగార్జునసాగర్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎండి అజారుద్దీన్, మంచి కంటి సిద్ధార్థ, కట్టంగూరు ఆనంద్, దాసరి విజయ్, ఆవుల నందిని శ్రీనివాస్, వివిధ మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## ఆర్ టీవీ ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ రవికి అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆర్థిక సహాయం

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):** ఆర్‌టీవీ ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ రవి తీవ్ర అనారోగ్యంతో గత రెండు నెలలుగా అపెండిక్స్ కడుపునొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న 5 రోజుల్లో తండ్రి అకాల మరణం, దానికి తోడు కడుపులో ఇన్ఫెక్షన్ తో నల్లగొండ పట్టణంలోని సంకల్ప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారు అక్కడికి చేరుకొని పండ్లు, నగదు ఆర్థిక సహాయం అందజేశారు.

రవి కుటుంబ సభ్యులు అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ రవి ఆరోగ్యంగా ఉన్న సమయంలో ఇలాంటి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని, స్వచ్ఛంద కార్యక్రమాలను తన వీడియో ద్వారా కవరేజ్ చేశారన్నారు. అలాగే తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎంతోమందికి తను నటించిన ఫోక్ సాంగ్స్ ని అందించారని గుర్తు చేశారు. రవితో పాటు పనిచేసిన ఎంతోమంది కళాకారులు, మీడియా మిత్రులు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి హాస్పిటల్ బిల్లులకు సహకరించగలరని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారు కోరుకున్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి మిత్రునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రవికి ఇంకా ఆరోగ్యం మెరుగుపడనందు వల్ల ఆస్పత్రిలోనే చికిత్స పొందాలి కాబట్టి ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనుకున్న వారు 8340988212 నెంబర్ కి ఫోన్ పే, గూగుల్ పే చేయగలరని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సురకారపు యాదగిరి గౌడ్, కంచర్ల రఘురాం రెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, దోనాల లింగారెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, అయితరాజు ప్రసాద్, తుపాకుల ప్రవీణ్, తుమ్మలపల్లి మహేష్ మరియు చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ ఐతరాజు లక్ష్మణ్, రజక సంఘం నాయకులు యలిజాల శంకర్, నడిగోటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## దేవరకొండ నియోజకవర్గం ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**దేవరకొండ జనవరి 16 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గము ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మార్కెట్ యార్డులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుపాక గోపాల్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7 నాడు జరగబోయే ఎంఆర్పీఎస్ లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు అందులోనే భాగంగా 18 వ తారీకు నుండి 19వ తేదీ వరకు దేవరకొండ డివిజన్ లొ బహుజన యుద్ధనౌక సంస్కృత సారధి ఏపూరి సోమన్న గారి ఆధ్వర్యంలో జరగబోయే కళాజాత సంస్కృతి కళాజాత ప్రచార రథయాత్ర తమ తమ మండలాలలో జరగబోయే కార్యక్రమాలను ఆయా మండలాల నాయకులు నాయకత్వం




వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు నల్ల శ్రీకాంత్ జాంబవ్ కార్యక్రమానికి కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య, అధ్యక్షతన సమావేశం జరిగినది నెల 18 నుండి 19 వరకు దేవరకొండ డివిజన్ 8 మండలాలలో కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్,పెర్వలా వెంకటయ్య, సైదులు, పంది శ్రీను చింతకుంట్ల మాజీ సర్పంచ్, గడ్డం రమేష్ చిన్న ఆడిచర్ల పల్లి మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## మున్సిపల్ చైర్మన్ రాజుకు సన్మానం

**చౌటుప్పల్, జనవరి 16,(వార్త వేదిక న్యూస్):**
చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ లను శబరిమల యాత్ర ముగించుకొని వచ్చిన బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురువారం మున్సిపల్ కార్యాలయంలో కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. వారికి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు బొడిగ అరుణ బాలకృష్ణ గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్ , యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ చారిని పరామర్శించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ జనవరి 16 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం వెంకటంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ చారి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



గోవర్ధన్ చారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## మాసారం పెద్ద ఈశ్వరయ్యని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ జనవరి 16 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
చందంపేట మండల పరిధిలోని గాగిళ్ళపురం గ్రామానికి చెందిన మాసారం పెద్ద ఈశ్వరయ్య ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం హైద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి చేరుకోని మాసారం పెద్ద ఈశ్వరయ్య గారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి



తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్,మాజి ఎంపీటీసీ రజిత రామకృష్ణ రెడ్డి,నక్కఎల్లయ్య,మాసారం పెద్ద ఈశ్వరయ్య గారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు భూపాల్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

**పొట్ట మురళి మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు**

**దేవరకొండ జనవరి 16, (వార్త వేదిక సూర్య):** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రానీ అడ్డంకులు కాంగ్రెస్ అధికారంలో ఉందని కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి చిక్కుడు వంశీకృష్ణ అయ్యప్ప స్వామి మాలధారణ లో ఉండి గుడిలో ఉండొచ్చు కానీ ఒక మాదిగ సామాజిక వర్గానికి చెందిన గువ్వల బాలరాజు నీ కులం పేరుతో దూషించి నీవు మాదిగోడివి అంటూ గుడిలోకి రావద్దని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ డిమాండ్ చేశారు ప్రారంభం సందర్భంగా ప్రభలో పాల్గొనేందుకు వెళ్లిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ "గువ్వల బాలరాజు"ని అడ్డుకున్న పోలీసులు..



అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 10 సంవత్సరాల పాటు అచ్చంపేట శాసనసభ్యుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ను గుడిలోకి రానివ్వకుండా పోలీసులతో అడ్డగించిన కాంగ్రెస్ అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అయ్యప్ప స్వామి మాలలో ఉండి కూడా నీచ రాజకీయాలు చేయటం సిగ్గుచేటు అన్నారు ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ మాదిగ వివిధ మండల నాయకులు తరి గోవర్ధన్ మాదిగ దర్శనం శివ చాట్ల ప్రశాంత్ నేరడుగొమ్ము మండల అధ్యక్షులు కుక్కల మల్లయ్య డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి ఈశ్వర్ కుక్కముడి లక్ష్మయ్య అంకురి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జిల్లా సమస్యలపై తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం కలిసి వినతిపత్రం అందజేసిన జన సమితి సభ్యులు

**చౌటుప్పల్, జనవరి 16, (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యలపై గురువారం జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రామ్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ రాజధానికి దగ్గరగా ఉండి అభివృద్ధికి నోచుకోలేని జిల్లాగా.ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని ముఖ్యంగా చౌటుప్పల్ మండలం కాలుష్యంతో కనుమరుగయ్యె పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. అదేవిధంగా రామన్నపేట మండలం అంబుజా ఫ్యాక్టరీతో ప్రజలతో చెలగాడుతున్న ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని.ఫ్యాక్టరీని రద్దు చేయాలని అదే విధంగా జిల్లాలో చేనేత, రైతుల, కార్మిక, కర్షకుల.సమస్యలపై యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ నేతృత్వంలో జిల్లా కమిటీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు అనేక విషయాలపై కులం కుశంగా చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని. పార్టీ ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆయన అన్నారు.దేశపాక శ్రీనివాస్‌కు కోదండరాం సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ నకరకంటి అశోక్. జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని శ్రీనివాస్ రెడ్డి .సహాయ



కార్యదర్శి మందాల బాలకృష్ణ రెడ్డి, భూదాన్ పోచంపల్లి మండల అధ్యక్షులు జమ్మి గిరిబాబు. చౌటుప్పల్ మండలం నాయకులు సంగిశెట్టి జనార్ధన్, రామన్నపేట మండలం అధ్యక్షు డు గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15న లక్ష మందితో హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి : నూనె వెంకట్ స్వామి

**నల్లగొండ జిల్లా బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):**
"జనాభాలో మేమెంతో అధికారం మాకంత", అనే నినాదంతో మార్చి 15న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో లక్ష మందితో బి.ఎల్.ఎఫ్. భాగస్వామ్య రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామం నుండి 50 మందికి పైగా స్వచ్ఛందంగా తరలి రావాలని" ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బి.ఎల్.ఎఫ్. రాష్ట్ర కన్వీనర్ నూనె వెంకట్ స్వామి పిలుపునిచ్చారు. గురువారం జరిగిన పిఆర్పిఎ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 50% పైగా ఉన్న బీ.సీ.లు రెండు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రులుగా, 20 శాతం వరకు జనాభా ఉన్న ఎస్సీలు ఒకటిన్నర సంవత్సరం ముఖ్యమంత్రిగా, 10 శాతం వరకు ఉన్న గిరిజనుల నుండి సంవత్సరం పాటు ముఖ్యమంత్రిగా, ఆరు నెలలపాటు ముస్లిం మైనారిటీ, మరో ఆరు నెలల పాటు మహిళ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ పరిణామం రావలసి



ఉంది. దానికి అంకురార్పణగా మార్చి 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని సమరోత్సహంతో ప్రజలు కదలి రావాలని" నూనె వెంకట్ స్వామి కోరారు.."దీంతోపాటు హమాలీల రేటు పెరగడం కోసం నల్లగొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాలని, ధాన్యాన్ని, పత్తిని విక్రయించిన రైతాంగం నెలలు తరబడి మార్కెట్ కార్యాలయాల్లో చెప్పుల అరిగే విధంగా తిరుగుతున్నారని వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని ఆయన అన్నారు.దీంతోపాటు రాష్ట్రంలో మధ్య దళారీలకు అవకాశం ఇస్తూ పత్తి రైతాంగాన్ని దగా చేస్తూ సీ.సీ.ఐ. కొనుగోలు కేంద్రాలను ఎత్తివేసారని దీని వల్ల మధ్య దళారీల దోపిడీకి రైతాంగం గురవుతున్నందున జనవరి చివరి వరకు సీ.సీ.ఐ. కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని" ఆయన అన్నారు పిఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిల్ల యాదయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పి ఆర్ పి ఎస్ సి జిల్లా నాయకులు బర్రె సంజీవ, మోటే కిష్టయ్య కురుమ, దొండ నరసింహ యాదవ్, దొండ లింగస్వామి యాదవ్, పెరిక లింగస్వామి, బొందు కృష్ణయ్య యాదవ్, మేడి గణేష్, మేడి నరసింహ, మామిడి శంకర్, మల్లెబోయిన సత్తయ్య యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, బుర? యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం..

**నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

**సూరారంలో ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు**

**విజేత జట్లకు బహుమతులు అందజేసిన గుమ్ముల, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):**
ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను, క్రీడాకారులకు అండగా ఉండి ప్రోత్సహిస్తామని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు. నల్లగొండ మండలం చిన్న సూరారం గ్రామంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కె.వి.ఆర్ కప్ కబడ్డీ టోర్నమెంట్-2025 పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కబడ్డీ విజేత జట్లకు షీల్డ్ ,నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కబడ్డీ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకు మండల యువజన



కాంగ్రెస్ అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్‌ని ఈ సందర్భంగా అభినందించారు. విజేతగా నిలిచిన హాలియా జట్టుకు మొదటి బహుమతిగా షీల్డ్, రూ.25,000 వేల నగదు బహుమతి, ద్వితీయ స్థానంలో నిలిచిన చిన్న సూరారం జట్టుకు షీల్డ్ ,రూ.12 వేల నగదు, తృతీయ స్థానంలో నిలిచిన జాజిరెడ్డిగూడెం కబడ్డీ జట్టుకు షీల్డ్, రూ.7వేల నగదు బహు మతిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, బెజవాడ సైదులు, నల్లగొండ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొడ్డుపల్లి రాజేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోయల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేరోజు ముగ్గురు నేత్రదానం..

**ఒకరి నేత్రదానం ఇద్దరి కార్నియల్ అందులకు కంటి చూపును ప్రసాదిస్తుంది.**

**ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు**

**నల్లగొండ బ్యూరో,జనవరి 16,(వార్త వేదిక న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారిచే నిర్వహించబడుతున్న "ఐ డొనేషన్ సెంటర్" ఆధ్వర్యంలో గురువారం స్వర్గస్తులైన ముగ్గురు నుండి నేత్రదానం చేయించడం జరిగినది.నల్గొండ పట్టణం రవీంద్ర నగర్ కాలనీ ప్రాంతానికి చెందిన మహాలక్ష్మి రెసిడెన్సి అపార్ట్మెంట్ నివాసి కంకణాల శోభారాణి (58) గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వర్గస్తులైనారు. హైదరాబాద్‌లోని ముషరాంబాగ్ ప్రాంతానికి చెందిన ఇమ్మడి కృష్ణవేణి (72) గురువారం ఉదయం 5 గంటల ప్రాంతంలో స్వర్గస్తులైన తెలుపుటకు చింతిస్తున్నాను. నల్గొండ పట్టణం రాంనగర్ ప్రాంతానికి చెందిన కర్నాటి వెంకటేశ్వర్లు (49) గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో స్వర్గస్తులైన తెలుపుటకు చింతిస్తున్నాము.

వీరి మరణ వార్త తెలిసిన వెంటనే వీరి కుటుంబ సభ్యులను సంప్రదించగా నేత్రదానానికి అంగీకరించారు.

ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన టెక్నీషియన్ జానీ మరియు చంద్రశేఖర్ చిరునోముల వీరి నివాసిత ప్రాంతానికి వెళ్లి కార్నియా నా కంటి పొరలను సేకరించారు. మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని ఒకవేళ పార్థివ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటలలోగా నేత దానం చేయించవచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్షసిద్ధి లభిస్తుందని "వాల్మీకి రామాయణం, అయోధ్యకాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43" లో వ్రాయబడి ఉందని చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు.తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆగష్టు1 నుండి ఇప్పటివరకు "47 మంది పార్థివ దేహాల నుండి", వారి కుటుంబ సభ్యుల సహకారంతో, 94 కార్నియాలను సేకరించామని వీటి ద్వారా 94 మంది కార్నియా లందులకు కంటిచూపులు ప్రసాదించడం జరిగినదని, మేనేజింగ్



డైరెక్టర్ హరినాథ్ తెలిపారు. మేనేజర్, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ "ఒకరి నేత్రదానం ఇద్దరు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదిస్తుందని", సేకరించిన నేత్రాలను (కార్నియా అను కంటి పొరలను) హైదరాబాదులోని ఐ బ్యాంక్ లకు పంపించి, 72 గంటలలోగా కెరిటోప్లాస్టి ఆపరేషన్ చేయించి కార్నియల్ అంధులకు కంటిచూపు తెప్పించడం జరుగుతుందని తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, కోశాధికారి శంకరయ్య, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామెర యాదయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రవీణ్ ఇతర సభ్యులు నేత్రదాతల కుటుంబ సభ్యులను అభినందించారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా అవగాహన సదస్సు

**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.**


**రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలు పాటించాలి.**

**ప్రమాదాల నివారణకై మిషన్ త్రిబుల్ ఆర్ నూతన కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**

**నల్లగొండ బ్యూరో, జనవరి 16(వార్త వేదిక సూర్య):**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరంలో జిల్లాలో యాక్సిడెంట్ ఫ్రీ యే లక్ష్యంగా నల్లగొండ మండలం చర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మిషన్ త్రిబుల్ ఆర్ నూతన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ దీని యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లాలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని



అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని,వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జిల్లా అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.అలాగే డ్రంకెన్‌డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని, జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రమాదానికి గురి అయిన పృడు వ్యక్తి ప్రాణాలు కాపాడుటకు డాక్టర్లచే సిపిఆర్ పై అవగా హన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, డి.టి.ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, స్థానిక పెద్దలు, 500 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# సంక్రాంతి బాక్సాఫీస్

పుష్ప 2 తరువాత తెలుగు బాక్సాఫీస్‌కి కొంత గ్యాప్ వచ్చినా, ఈ సంక్రాంతి బరిలో దిగిన మూడు పెద్ద సినిమాలు థియేటర్లకు తిరిగి ప్రాణం పోశాయి. డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం, గేమ్ ఛేంజర్ సినిమాలు ఈ పండుగ సీజన్‌లో ప్రేక్షకులను ఎక్కువగన్స్ ఆకర్షించాయి. మూడు సినిమాలు భిన్నమైన జానర్‌లలో ఉండటం, ప్రేక్షకుల ఆకలి తీర్చే ప్రయత్నం చేయడంలో కొంతమేర సక్సెస్ అయ్యాయి. డాకు మహారాజ్ మాస్ ఆడియన్స్‌ను బాగా ఆకర్షిస్తోంది. బాలయ్య తన మాస్ ఫాలోయింగ్‌ను మరోసారి హై లెవెల్లో ఎలివేట్ చేశారు. నిర్మాత ఏమన్నారంటే.. యాక్షన్, ఎమోషన్ల మేళవింపుతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బాగానే కలెక్షన్లు రాబడుతోంది. మాస్ బెల్ట్స్‌లో ఈ సినిమా ఊపు ఎక్కువగా ఉండడం విశేషం. బాలయ్య కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాగా రికార్డు క్రియేట్ చేసింది. మరోవైపు సంక్రాంతికి వస్తున్నాం ఫ్యామిలీ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తోంది. వెంకటేష్ బ్రాండ్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ సంక్రాంతి పండుగ వాతావరణానికి మంచి అనుకూలతను కలిగించింది. ఇక గేమ్ ఛేంజర్ విషయానికి వస్తే, మొదటి రోజు హైప్ బాగానే ఉండినా, టాక్ అనుకున్న స్థాయిలో రాలేదు. కానీ సినిమాకు ఉన్న భారీ థియేటర్ కౌంట్ కారణంగా ఆదాయం బాగానే ఉంది. మెల్లగా గేమ్ ఛేంజర్ థియేటర్ల సంఖ్యను తగ్గిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక బాక్సాఫీస్ నంబర్లను పక్కన పెట్టినా, ఈ సినిమాలు మూడు కూడా థియేటర్లలో ప్రేక్షకులను రప్పించడంలో విజయవంతమయ్యాయి. థియేటర్ల ఆర్థిక లాభాలు కూడా ఈ మూడు సినిమాల విడుదలతో గణనీయంగా పెరిగాయి. ప్రతి టికెట్ విక్రయం వెనుక పార్కింగ్ ఆదాయం, క్యాంటీన్ ఆదాయం ప్రధాన పాత్ర పోషించాయి. ప్రత్యేకంగా, ఫ్యామిలీ ప్రేక్షకులు ఎక్కువగా వచ్చే సంక్రాంతికి వస్తున్నాం సినిమా క్యాంటీన్ ఆదాయాన్ని మరింతగా పెంచింది. పిల్లలతో కుటుంబం మొత్తం సినిమా చూడటానికి రావడం వల్ల థియేటర్ ఇన్ సైడ్ ఫుడ్ ఐటమ్స్ కొనుగోళ్లలో మరింత పెరుగుదల కనిపించింది. ఇంకా, చిన్న థియేటర్లలో అదనపు ప్లాస్టిక్ కుర్చీలు, సోఫాల వంటి ఏర్పాట్లు కూడా మంచి ఆదాయాన్ని రాబట్టాయి. ఫుల్ హౌస్ కనిపించే థియేటర్లు సంక్రాంతి సీజన్ వాతావరణాన్ని మరింత రసవత్తరంగా మార్చాయి. తక్కువ సీటింగ్ కెపాసిటీ ఉన్న థియేటర్లలో ఇలాంటి సొల్యూషన్స్ మరింత లాభాలను అందించాయి. ఈ తరహాలో ప్రతీ మూడు నెలలకోసారి ఆడియెన్స్ ను ఆకట్టుకునేలా ఉంటే సింగిల్ స్క్రీన్ థియేటర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పవచ్చు.

# 50 ఏళ్ళ అన్నపూర్ణ స్టూడియోస్-నాగార్జున



"రోడ్లే లేని రోజుల్లో నాన్న ఇక్కడికివచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నిషియన్స్, కొత్త ఆర్టిస్ట్ లు, కొత్త డైరెక్టర్స్ కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి' అన్నారు కింగ్ అక్కినేని నాగార్జున. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 ఏళు అయిన సందర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

ఈ ప్రత్యేక వీడియోలో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ.. అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైయింది. నాన్న ప్రతి సక్సెస్ ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ వున్నారని ఆయన బిలిఫ్. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్‌కి వచ్చినప్పుడల్లా అమ్మ నాన్న ఇక్కడే వున్నారనిపిస్తుంది. ఇక్కడ ప్రతి ప్లేస్ వారి ఫేవరేట్ ప్లేస్. అన్నపూర్ణ స్టాఫ్ ని మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. ఈ సందర్భంగా వారికి ధన్య వాదాలు. 50 ఏళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత ప్రతి సంక్రాంతికి అమ్మగారు నాన్నఅన్నపూర్ణ ఫ్యామిలీతో కలసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది.

# కల్కి2 కథేంటంటే?



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన కల్కి 2898 ఎడి తెలుగు సినిమా చరిత్రలో ఒక బిగ్ రికార్డ్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలకు ముందే భారీ అంచనాలు ఏర్పడి, విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లను సాధించింది. 1000 కోట్లకు పైగా గ్రాస్ వసూళు రాబట్టి తెలుగు సినిమా గర్వకారణంగా నిలిచింది. ఇప్పటికే కల్కి 2 సీక్వెల్‌పై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావడంతో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక నిర్మాత అశ్విని దత్ ఇటీవల కల్కి 2 గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. సీక్వెల్ కథ మూడు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పాత్రలు ప్రభాస్, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ లకు సంబంధించినవి కావడం విశేషం. నిర్మాత ఏమన్నారంటే.. మొదటి భాగంలో అమితాబ్ అశ్వత్థామ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉండగా, కమల్ హాసన్ కలి పాత్ర పరిమిత స్క్రీన్ టైమ్‌తో మాత్రమే ఉండింది. ఇది అభిమానులకు కొంత నిరాశ కలిగించింది. కానీ, కల్కి 2లో కమల్ హాసన్ పూర్తి స్క్రీన్ టైమ్‌లో కనిపించి, ప్రభాస్‌తో సన్నివేశాలు ప్రేక్షకులకు విశేషమైన అనుభూతిని కలిగిస్తాయని అశ్విని దత్ పేర్కొన్నారు. కమల్ హాసన్ ఇప్పటికే ప్రమోషన్ల సమయంలో తన పాత్ర గురించి వివరించి, ఇది రెండవ భాగంలో మరింత డెవలప్ అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో, ప్రభాస్, కమల్ మధ్య సన్నివేశాలు కథను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటాయని అంచనా. అమితాబ్ పాత్రకు ఈ సారి కూడా ప్రాధాన్యం ఉండడం విశేషం. దీపికా పదుకొణె పాత్ర కూడా రెండవ భాగంలో ప్రాముఖ్యాన్ని సాధిస్తుందని అశ్విని దత్ క్లారిటీ ఇచ్చారు. నూతన పాత్రలు ఈ సారి రావడం అనుమానమేనని నిర్మాత తెలిపారు. ఇది మొత్తం నారేటివ్‌ను ముగించేందుకు కేవలం ప్రధాన పాత్రల చుట్టూనే కథ సాగుతుందని చెప్పారు. సెకండ్ పార్ట్ 2026లో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు అశ్విని దత్ స్పష్టం చేశారు. కల్కి 2 కథ, నిర్మాణ విలువలు, సాంకేతికతతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమాకు గర్వకారణంగా నిలిచే అవకాశం ఉంది. ఇక ఈసారి బాక్సాఫీస్ వద్ద పార్ట్ 2తో 2000 కోట్లు రావడం గ్యారెంటీ అనేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



## పాన్ ఇండియా సినిమాలో
# జగపతిబాబు

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా కలయికలో భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఉప్పెన వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తోన్న సినిమా ఇది. రామ్‌చరణ్16గా రూపొందుతోన్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రామ్‌చరణ్ 16లో రామ్ చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ డాల్ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కరుణడ చక్రవర్తి శివరాజ్ కుమార్, విలక్షణ నటుడు జగపతిబాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింత పెంచుతూ జగపతిబాబు ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. తన పాత్రకు సంబంధించి బిహైండ్ ది సీన్ వీడియోను ఆయన షేర్ చేశారు. అంకిత భావంతో తనకిచ్చిన పాత్రలో ఒదిగిపోయే నటుడిగా జగపతిబాబుకి పెట్టింది పేరు. జగపతిబాబు షేర్ చేసిన వీడియో ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ 'చాలా కాలం తర్వాత రామ్‌చరణ్ 16కోసం బుచ్చిబాబు సానా చాలా మంచి పాత్రనిచ్చారు. ఈ సినిమాలో నా లుక్ చూసి నాకెంతో సంతృప్తి కలిగింది' అన్నారు. తాజాగా ఈ వెర్సటైల్ యాక్టర్ సినిమాలో తన లుక్ గురించి చేసిన వ్యాఖ్యలతో అందరిలో మరింత ఆసక్తి, అంచనాలు పెరిగాయి. జగపతిబాబు ఇప్పటి వరకు చూడనటువంటి సరికొత్త అవతార్‌లో మనకు కనిపించబోతున్నారు.

# 'బ్రహ్మా ఆనందం'లో అందరూ గొప్పగా నటించారు

**- బ్రహ్మానందం**

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్. ఈ ప్రొడక్షన్ నుంచి నుంచి




రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హెూలక్కల్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ మేరకు గురువారం నాడు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో..'పద్మశ్రీ' బ్రహ్మానందం మాట్లాడుతూ.. 'బ్రహ్మ ఆనందం చిత్రానికి నిర్మాత రాహుల్ మెయిన్ పిల్లర్. వరుసగా మూడు హిట్లు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. సెట్‌లో ప్రతీ పని దగ్గరుండి చేసుకుంటారు. నిఖిల్ వచ్చీ రావడంతోనే లెన్షన్ పడుతూ కాస్త తేడాగా కనిపించాడు. మీ కోసం, మీ పేరు మీదే సినిమా కథను రాసుకున్నాను అని, మీరు ఒప్పుకోకపోతే సినిమాను చేయను అని కాస్త తడబడుతూ చెప్పాడు. హీరో ఎవరు? అని అడిగా. రాజా గౌతమ్ అని చెప్పారు. ఆ తరువాత వెన్నెల కిషోర్ నుంచి ఫోన్ వచ్చింది. సరదాగా, నవ్వుతూ షూటింగ్ చేశాం. మితేష్ ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉంటుంది. శాండిల్య మ్యూజిక్ ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. వెన్నెల కిషోర్ అద్భుతంగా నటించారు. సెట్‌లో యాక్టింగ్ చేసేటప్పుడే నాకు నవ్వొచ్చేది. ఈ చిత్రంలో అందరూ గొప్పగా నటించారు. నా లెగసీని కంటిన్యూ చేసే వారిలో కిషోర్ ఒకరు. దివిజ ఎంతో సహజంగా నటించింది. ఈ సినిమాకు ఓ రూపం రావడానికే ఎన్నెన్నో ట్విస్టులు వచ్చాయి.



# శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న రాక్షస

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస ట్రైలర్ నచ్చి తెలుగు రైట్స్ ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా హీరో ఫస్ట్ లుక్ ను పోస్టర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్ లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ.."ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. త్వరలోనే టీజర్ ట్రైలర్ ను కూడా రిలీజ్ చేస్తాం. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు.



# రాశిఖన్నా సంక్రాంతి ట్రీట్

సాంప్రదాయం ఓవైపు.. గ్లామర్ ఎలివేషన్ మరోవైపు.. ఈసారి సంక్రాంతి బ్లౌజ్ ల ఎంపిక మునపటితో పోలిస్తే చాలా స్పైసీగా కనిపించాయి. బుల్లితెర నటీమణులు, వెండితెర కథానాయికలు సంక్రాంతి సందర్భంగా తమ ఫ్యాషన్ సెన్స్ విషయంలో చాలా అప్ గ్రేడ్ అయ్యారు. మునుపటి రోజులతో పోలిస్తే ఇటీవల కొంత ఎక్స్ పోజింగ్ కూడా ఎక్కువైందనేది కాదనలేని నిజం. ఈ మకర సంక్రాంతిని పురష్కరించుకుని అందాల కథానాయిక రాశీఖన్నా ఇచ్చిన ట్రీట్ అందుకు మినహాయింపేమీ కాదు. రాశీ చూడటానికి ట్రెడిషనల్ లుక్ లో కనిపించినా అందమైన బ్లౌజ్ ని స్పైసప్ చేసింది. ఒకే ఒక్క హుక్స్ పెట్టుకుని, అందమైన డిజైనర్ బ్లౌజ్ తో కవ్వించింది రాశీ. ఇక ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, డిజైనర్ శారీని కూడా ఎంపిక చేసుకుంది. ఓవరాల్ లుక్‌లో రాశీ ట్రీట్ అభిమానులను కట్టి పడేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ యువతరంలో వైరల్‌గా మారుతున్నాయి. నిర్మాత ఏమన్నారంటే.. ఎర్ర అంచు చీర.. డిజైనర్ బ్లౌజ్ లో రాశీ ఖన్నా టూమచ్ గా కవ్విస్తోంది! అంటూ అభిమానులు భేజారైపోతున్నారు. రాశీ నెవ్వర్ బిఫోర్ లుక్ ఇది అంటూ వెబ్ లో వైరల్ చేస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**